జననేత మానస పుత్రిక.. జగనన్న ఆరోగ్య సురక్ష

వేంపల్లె : జననేత, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మానస పుత్రిక.. జగనన్న ఆరోగ్య సురక్ష అని జెడ్పీటీసీ సభ్యులు ఎం.రవికుమార్‌రెడ్డి కొనియాడారు. శనివారం స్థానిక 7వ సచివాలయం పరిధిలోని జెడ్పీ హైస్కూల్‌లో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చంద్రఓబులరెడ్డి, ఎంపీపీ ఎస్.లక్ష్మిగాయత్రి, ప్రజాప్రతినిధులతో ఆయన కలసి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రత్యేక వైద్య నిపుణులచే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలన అందరికి ఆదర్శంగా నిలుస్తోందన్నారు. ఆయన పాలన రామ రాజ్యాన్ని తలపిస్తోందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి, అడ్మినిస్ట్రేషన్ అధికారి సోమశేఖర్‌రెడ్డి, ఏపీ ఎండీసీ డైరెక్టర్ సల్మా, ఎంపీటీసీ భారతీ, వార్డు సభ్యులు, వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

చెన్నూరులో..

చెన్నూరు : రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతంలో ఉండే ప్రజలందరికీ మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే పోచంరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని రామనపల్లె గ్రామపంచాయతీలో ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. గతంలో ఏదైనా జబ్బు వస్తే ఆస్పత్రులకు వెళ్లి గంటల కొద్ది సమయం వెచ్చించి తమ ఆరోగ్యాన్ని చూపించుకునే వారన్నారు. నేడు అన్ని రకాల వైద్య బృందమే గ్రామంలోకి వచ్చి అన్ని పరీక్షలు నిర్వహిస్తున్నారన్నారు. ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడమే కాకుండా ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నారన్నారు. అనంతరం ప్రజలకు ఉచితంగా కంటి అద్దాలను అందజేసి ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. అలాగే జాయింట్ కలెక్టర్ గణేష్‌కుమార్ ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. కార్యక్రమంలో చింతకొమ్మదిన్నె జెడ్పీటీసీ నరేన్ రామాంజులరెడ్డి, సర్పంచ్ స్వప్నం దీపిక, ఉప సర్పంచ్ పుత్తా వేణుగోపాల్‌రెడ్డి, రాష్ట్ర అటవీ శాఖ డైరెక్టర్ రామన శ్రీలక్ష్మి, చిన్న పరిశ్రమల శాఖ డైరెక్టర్ చల్లా వెంకటసుబ్బారెడ్డి, రామన చంద్ర మోహన్‌రెడ్డి, సర్పంచులు సొంటం నారాయణరెడ్డి, వైద్యాధికారి డాక్టర్ బి. చెన్నారెడ్డి, మండల ప్రత్యేక అధికారి సీహెచ్ వెంకటసుబ్బయ్య, తహసీల్దార్ పటాన్ అలీఖాన్, ఎంపీడీవో సుబ్రహ్మణ్యం శర్మ, ఈటీఆర్డీ సురేష్‌బాబు, ఏపీఎం గంగాధర్, కార్యదర్శి శాంతమ్మ, గ్రామ సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది, వలంటీర్లు, ఐసీడీఎస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

చింతకొమ్మదిన్నెలో..

చింతకొమ్మదిన్నె : పేద ప్రజలకు వైద్యం ఆర్థిక భారం కాకూడదనే సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని జెడ్పీటీసీ పి.నరేన్ రామాంజులరెడ్డి తెలిపారు. మండలంలోని కొప్పర్తి పంచాయతీ పరిధి ప్రకాశంపల్లిలోని ఆశా నిలయంలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ కోకటం లక్ష్మినారాయణరెడ్డి, నాయకులు నాగమల్లారెడ్డి, బాలిరెడ్డి, మునిరెడ్డి, రాయకృష్ణారెడ్డి, ఓబుల్‌రెడ్డి, శ్రీరామిరెడ్డి, లక్ష్మారెడ్డి, మల్లికార్జునరెడ్డి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెండ్లిమర్రిలో..


పెండ్లిమర్రి : పేద ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తహసీల్దార్ ఉదయభాస్కర్‌రాజు, ఎంపీడీవో జగన్‌మోహన్‌రెడ్డిలు తెలిపారు. కొత్త గంగిరెడ్డిపల్లెలో శనివారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని వారు పరిశీలించి మాట్లాడారు. మారు మూల గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలనే ఆకాంక్షతోనే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈపథకాన్ని అమలు చేశాడన్నారు. దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల బూత్ కన్వీనర్ అమర్‌నాథ్‌రెడ్డి, ఎంపీటీసీ రామతులసి, వైఎస్సార్‌సీపీ నాయకులు సుదర్శన్‌రెడ్డి, శ్రీనువాసులురెడ్డి, శ్రీనువాసులు, వైద్యులు వినయ్‌కుమార్‌రెడ్డి, ప్రసాద్ పాల్గొన్నారు.

కొండాపురంలో..

కొండాపురం : అనారోగ్యంతో ఉన్న ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యసేవలు అందుతున్నాయని ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి తెలిపారు. శనివారం కొండాపురం గ్రామ సచివాలయంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. గ్రామాల్లో ప్రతి ఇంటిని జల్లెడపట్టి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. అనంతరం కొండాపురం పునరావాసకాలనీకి తాగునీటి కోసం నూతనంగా బోరు వేయుటకు పూజలు నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండల నాయకుడు చింతా రాజనరసింహారెడ్డి, మండల అధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి, కొండు వినోద్‌కుమార్‌రెడ్డి, రామంజినేయరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



చెన్నూరులో వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి



వేంపల్లెలో ఆరోగ్య సురక్ష బ్రోచర్‌ను అందిస్తున్న జెడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి

క్లుప్తంగా

నేత్రదానం



కార్నియాలతో సేవా సమితి అధ్యక్షుడు రాజు

పులివెందుల రూరల్ : మండలంలోని నల్లపురెడ్డిపల్లె గ్రామానికి చెందిన వల్లెపు గంగన్న శనివారం మృతి చెందాడు. ఆయన కుంటుంబ సభ్యులు నేత్రదానానికి అంగీకరిస్తూ స్నేహిత అమృత సేవా సమితి అధ్యక్షుడు రాజుకు సమాచారం అందించడంతో టెక్నిషియన్ హరీష్‌తో కలిసి కార్నియాలు సేకరించి హైదరాబాదులోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధికి పంపించారు. నేత్రదానానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు.

ఆలయాల జీర్ణోద్ధరణకు అధిక ప్రాధాన్యత



రామాలయ నిర్మాణానికి భూమి పూజలో పాల్గొన్న మండల ఇన్‌చార్జి

వేముల : గ్రామీణ ప్రాంతాలలోని పూరాతన ఆలయాల జీర్ణోద్ధరణకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి నాగేళ్ల సాంబశివారెడ్డి, జెడ్పీటీసీ బయపురెడ్డిలు తెలిపారు. శనివారం శేషన్నగారిపల్లెలో రూ.40 లక్షలతో నిర్మిస్తున్న రాయాలయ నిర్మాణానికి వారు భూమి పూజ చేసి మాట్లాడారు. గ్రామాలలో శిథిలావస్థకు చేరుకున్న ఆలయాలను ఎండోమెంట్ నిధులతో పునర్నిర్మాణం చేస్తున్నారన్నారు. దీంతో గ్రామాలు కొత్త శోభను సంతరించుకున్నాయన్నారు. కార్యక్రమంలో వైఎస్సాఆర్‌సీపీ నాయకులు నారాయణ, హనుమంతు నాయుడు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సీఎంకు రుణపడి ఉంటాం

కడప కార్పొరేషన్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రుణపడి ఉంటామని బేడ, బుడగ జంగం హక్కుల పోరాట సమితి జిల్లా నాయకుడు, వైఎస్ఆర్‌సీపీ యువజన విభాగం జిల్లా కార్యదర్శి పస్తం అంజి అన్నారు. బుడగ జంగాలను ఎస్సీ జాబితాలో కలిపాలని శాసన సభలో తీర్మానం చేయడం చేయడం పట్ల ఆ కులస్తులు హర్షం వ్యక్తం చేస్తూ శనివారం ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపి, ఆయన్ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పస్తం అంజి మాట్లాడుతూ ప్రజా సంకల్ప యత్రలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసి బేడ, బుడగ జంగం వారికి కులధ్రువీకరణ పత్రం ఇవ్వడం లేదని తెలుపగా, మన ప్రభుత్వం వచ్చిన తర్వాత న్యాయం చేస్తానని హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం బేడ, బుడగజంగాలను ఎస్సీల్లో చేర్చాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపారన్నారు. పార్లమెంటులో ఈ విషయాన్ని లేవనెత్తి న్యాయం చేయాలని ఎంపీ అవినాష్‌రెడ్డిని కోరామన్నారు. ఈ కార్యక్రమంలో బుడగ జంగం నాయకులు కే లక్షుమ్మయ్య, డి.రాముడు, ఆంజనేయులు, సి.సుంకయ్య, వెంకటయ్య, హుస్సేన్, పి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అయోడిన్ ఉప్పు.. ఆరోగ్యదాయకం

కడప రూరల్ : అయోడిన్ ఉప్పు వాడకం వల్ల మెరుగైన ఆరోగ్యం సమకూరుతుందని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ ఉమామహేశ్వరకుమార్, ఆర్‌బీఎస్‌కే కో ఆర్డినేటర్ డాక్టర్ ఎం.వెంకట చంద్రారెడ్డి తెలిపారు. కడప నగరం అక్కాయపల్లె అర్బన్ హెల్త్ సెంటర్ పరిధిలో శనివారం ప్రపంచ అయోడిన్ లోపం దినోత్సవంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణులు అయోడిన్ కలిపిన ఉప్పు వాడటం వల్ల ఆరోగ్యకరమైన శిశువు జన్మిస్తారని అన్నారు. ప్రతి ఒక్కరూ అయోడిన్ ఎక్కువగా ఉన్న ఆహార పదార్థాలు, గుడ్లు, ఎండు చేపలు తదితరాలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో రమణమ్మ, కుమారి, నవీన్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

టీకాలు వేయించాలి

కడప కోటిరెడ్డిసర్కిల్ : అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు క్రమం తప్పకుండా టీకాలు వేయించాలని కడప అర్బన్ హెల్త్ ట్రైనింగ్ సెంటర్ వైద్యులు డాక్టర్ ప్రశాంత్ వర్ధన్ తెలిపారు. శనివారం నాగరాజుపేట–2 సచివాలయ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. అనంతరం ట్రైనింగ్ వైద్యులచే ప్రజలతో మాట్లాడి పలు వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు.

మొక్కల పెంపకానికి విరాళం

ప్రొద్దుటూరు క్రైం : స్థానిక ఎర్రగుంట్ల రోడ్డులోని రాజీవ్‌గాంధీ నేషనల్ పార్క్ (ఎకోపార్కు)లో మొక్కలను పెంచడం కోసం ప్రముఖ కార్డియాలజిస్టు డాక్టర్ పాతకోట శ్రీనాథ్‌రెడ్డి రూ.80 వేల చెక్కును డీఎఫ్ఓ సందీప్‌రెడ్డికి అందజేశారు. ఎకోపార్కులో శనివారం ఉదయం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనాథ్‌రెడ్డి మాట్లాడుతూ పచ్చదనం ఉన్న ఎకోపార్కు ఉండటం ప్రొద్దుటూరు ప్రజల అదృష్టమని చెప్పారు. ఈ పార్కు తనకు ఎంతో ఆరోగ్యాన్ని ఇచ్చిందన్నారు.

చెన్నూరు ఎస్ఐగా చిన్నపెద్దయ్య



చెన్నూరు : స్థానిక ఎస్ఐగా చిన్నపెద్దయ్య శని వారం బాధ్యతలు చేపట్టారు. కమలాపురంలో పనిచేస్తూ వీఆర్‌కు బదిలీ అయిన అయన చెన్నూరు ఎస్ఐగా వచ్చారు. ఇక్క డ పని చేస్తున్న శ్రీనివాసులురెడ్డి చింతకొమ్మదిన్నె ఎస్ఐగా వెళ్లారు. ఈ సందర్భంగా ఎస్ఐ చిన్నపెద్ద య్య మాట్లాడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదన్నారు. వారి పై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మట్కా, జూదం, గంజాయి లాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వారిపై చర్యలు తప్పవన్నారు. ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడే వారిపై సమాచారం అందించాలని ఆయన మండల ప్రజల ను కోరారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్‌ల పంపిణీ



బాధితులకు చెక్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి

ఎర్రగుంట్ల : పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో నియోజక వర్గవ్యాప్తంగా బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్‌లను ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డి శనివారం పంపిణీ చేసి మాట్లాడారు. బాధితులకు సకాలం వైద్యం అందించడానికి ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ సందర్భంగా టీ.సుంకేసుల గ్రామానికి చెందిన శివకుమార్‌రెడ్డికి రూ.10 లక్షలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేశారు.

ప్రతి గడపకు సంక్షేమ పథకాల వెల్లువ

పులివెందుల టౌన్ : ప్రతి గడపకు సంక్షేమ పథకాలు వెల్లువలా వచ్చాయని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి తెలిపారు. కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ఆదేశాల మేరకు శనివారం పట్టణంలోని పెద్ద కొండప్పకాలనీ సచివాలయ పరిధిలోని సాయిబాబా మందిరం, నగరిగుట్ట తదితర ప్రాంతాలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించి ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరించారు. అలాగే భవిష్యత్తులో జరగబోయే ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, వైఎస్ అవినాష్‌రెడ్డిలకు మద్దతుగా నిలవాలని ప్రజలకు తెలియజేశారు. ప్రజలవద్దనుంచి వచ్చిన వినతులు స్వీకరించి వాటి పరిష్కారానికి చొరవతీసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వల్లెపు వరప్రసాద్, వైస్ చైర్మన్ హఫీజ్, సివిల్ సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ హాల్ గంగాధర్‌రెడ్డి, జేసీఎస్ ఇన్‌చార్జిలు చంద్రమౌళి, పార్నపల్లె కిషోర్, కౌన్సిలర్లు లక్ష్మిప్రసన్న, కోడిరమణ, గుల్జార్, వైఎస్సార్ సీపీ నాయకులు వీరారెడ్డి, పద్మనాభరెడ్డి, బూత్‌కమిటీ సభ్యులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, మెప్మా సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తున్న వైఎస్ మనోహర్‌రెడ్డి

మార్కెట్‌కు చేరిన 300 టన్నుల చీనీ కాయలు

పులివెందుల రూరల్ : పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌లో ఏర్పాటు చేసిన చీనీ కాయల మార్కెట్‌కు 25 టన్నుల నుంచి రావడం ప్రారంభమైన చీనీ కాయాలు రోజు రోజుకు పెరిగి 300 టన్నులవరకు వచ్చాయి. దీంతో మార్కెట్ యార్డు చైర్మన్ చిన్నప్పతో పాటు అధికారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, కడప ఎంపీ వైఎస్ అవినాస్‌రెడ్డి, పాడా ఓస్డీ అనిల్ కుమార్‌రెడ్డి సూచనలు, సలహాల మెరకు చీనీ కాయల మార్కెట్‌ను అభివృద్ధి వైపు నడిపిస్తున్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. అనంతపురం జిల్లాలోని చీనీ కాయల మార్కెట్‌లో కంటే అధికంగా పులివెందుల చీనీ కాయల మార్కెట్లో ధరలు ఉండటంతో రైతులు చీనీ కాయలను పులివెందుల మార్కెట్‌కు అధికంగా తరలిస్తున్నారన్నారు. దసరా పండుగ సందర్భంగా ఆదివారం, సోమవారం మార్కెట్ ఉండదని రైతులు తాము పండించిన చీనీ కాయలను బుధవారం మార్కెట్‌కు తీసుకురావాలన్నారు.



మార్కెట్లో వేలం పాట నిర్వహిస్తున్న చైర్మన్, అధికారులు, రైతులు

బస్టాండ్ గదుల టెండర్లకు దరఖాస్తు చేసుకోండి

పులివెందుల రూరల్ : పట్టణంలోని ముద్దనూరు రోడ్డులో నూతనంగా నిర్మించిన ఆర్టీసీ బస్టాండ్‌లో గదులకు సంబంధించి టెండర్లకు దరఖాస్తు చేసుకోవచ్చని ఆర్టీసీ ఇన్‌చార్జి డీఎం గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. శనివారం ఆర్టీసీ డిపోలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఆర్టీసీ బస్టాండ్‌లో రెండు పంక్షన్ హల్లు, ఒక ఏటీఎంకు, సైకిల్ స్టాండ్‌కు సంబంధించి ఈనెల 27న వైఎస్సార్ జిల్లాలోని ఆర్ఎం కార్యాలయంలో 3 గంటలకు టెండర్లు ఓపెన్ చేస్తామన్నారు. అర్హులైన వారు ఎవరైన ఉంటే ఈనెల 26 లోపు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

ఎమ్మెల్యేకి సన్మానం



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న ఆర్యవైశ్య నాయకులు

కమలాపురం : స్థానిక మత్కన్యకాపరమేశ్వరీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా శనివారం ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆర్యవైశ్యులు ఎమ్మెల్యేకు శాలువ కప్పి, పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అందరి జీవితాల్లో సుఖ సంతోషాలు వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ అంబటి సురేష్, ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు కామిశెట్టి వెంకట రమణయ్య, ఆర్యవైశ్య ప్రముఖులు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన ఉండాలి

అట్లూరు : ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన తప్పక కలిగి ఉండాలని సిద్దవటం జూనియర్ సివిల్ జడ్జి శ్రీరామ్‌శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆకుతోటపల్లి గ్రామంలో శనివారం మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జడ్జి మాట్లాడుతూ మండల పరిధిలోని ఆకుతోటపల్లి ఎంతో ప్రశాంతమైనదన్నారు. ఇలాంటి గ్రామాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

ఆర్బీకేల్లో సమృద్ధిగా ఎరువులు

అట్లూరు : రైతు భరోసా కేంద్రాలలో రైతులకు కావలసి ఎరువులు సమృద్ధిగా ఉన్నాయని బద్వేలు డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు ఎం.నాగరాజు పేర్కొన్నారు.

పూర్వ విద్యార్థినుల సమ్మేళనం



గురువులతో పూర్వ విద్యార్థినులు

ఎర్రగుంట్ల : పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో చదివిన 1996–97 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థినుల సమ్మేళనం శనివారం జరిగింది. ఈ సందర్భంగా అప్పటి ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థినులు ఘనంగా సత్కరించారు. అప్పటి తీపి గుర్తులను గుర్తు చేసుకున్నారు.

మిత్రుడికి ఆప్తుల చేయూత

చక్రాయపేట : రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇబ్బందుల్లో ఉన్న మిత్రుడు మహమ్మద్‌బాషాకు తోటి మిత్రులు ఆర్థికంగా చేయూత నిచ్చారు. వివరాల్లోకి వెళితే ట్రిపుల్ ఐటిలోని క్యాంపస్‌లో సబార్డినేట్‌గా (ఔట్ సోర్సింగ్)ఉద్యోగం చేస్తున్న మహమ్మద్‌బాషా ఈనెల 12న విదులు ముగించుకుని నాగలగుట్టపల్లెలోని తన ఇంటికి మోటార్ సైకిల్‌పై వెళుతుండగా రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. అతన్ని ఆస్పత్రికి తరళించగా వైద్యులు శస్త్ర చికిత్సలు చేయాలనడంతో ట్రిపుల్‌ఐటీలో పనిచేస్తున్న తోటి మిత్రులు, సిబ్బంది రూ.44వేలు పోగుచేసి నాగలగుట్టపల్లెకు వెళ్లి బాషాకు అందజేశారు.



గాయపడ్డ మిత్రుడికి ఆర్థిక సాయం అందిస్తున్న ట్రిపుల్‌ఐటీ ఉద్యోగులు

అమరవీరులకు నివాళి

జమ్మలమడుగు రూరల్: పట్టణంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పోలీస్ అమరవీరులకు శనివారం ఎరుకల కాలనీలో కొవ్వొత్తులు వెలిగించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ ఎస్సీ మోర్చా నాయకుడు మేకల ఆంజనేయులు మాట్లాడుతూ దేశ భద్రత కోసం అహర్నిశలు పాటుపడి వారి ప్రాణాలను సైతం పణంగా పెట్టారన్నారు.



కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న దృశ్యం

కన్నుల పండువగా అమ్మవారి అలంకరణలు



పులివెందుల : శ్రీగజలక్ష్మీదేవి అలంకరణలో అమ్మవారు



వేంపల్లె : శ్రీమీనాక్షిదేవి అలంకరణలో అమ్మవారు



వల్లూరు : అన్నపూర్ణాదేవి అలంకరణలో అమ్మవారు



కమలాపురం : ధనలక్ష్మీదేవి అలంకరణలో అమ్మవారు



జమ్మలమడుగు : వైష్ణవిదేవి అలంకరణలో బాలత్రిపుర సుందరిదేవి

పులివెందుల టౌన్ : పట్టణంలో దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు కన్నుల పండువగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా 7వరోజు శనివారం అమ్మవారిశాలలో, అలాగే అంకాలమ్మ ఆలయంలో అమ్మవారు శ్రీగజలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. వెంకటరమణుడి ఆలయాలలో స్వామి వారు శ్రీపాండురంగస్వామి అలంకారంలో దర్శనమిచ్చి భక్తులకు కనువిందు చేశారు.

వేంపల్లెలో..

వేంపల్లె : స్థానిక శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం అమ్మవారు సాయంత్రం శ్రీమీనాక్షిదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం శ్రీలక్ష్మి మ్యూజిక్ గ్రూప్‌కు చెందిన ఆర్యవైశ్య మహిళలు అంభుజవాసిని సుందరి వాణి అంటూ సరస్వతీదేవి స్వరార్చన చేశారని ఆర్యవేశ్యసంఘ అధ్యక్షుడు రాయవరం సురేంద్ర తెలిపారు.

వల్లూరులో..

వల్లూరు : స్థానిక శ్రీవాసవీ ఆర్య వైశ్య కల్యాణ భవనంలో వాసవీ కన్యకా పరమేశ్వరీదేవి అన్నపూర్ణాదేవి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి పంచామృతాభిషేకం నిర్వహించి తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. శ్రీ భవానీ శంకర ఆలయంలో శ్రీచక్ర సహిత భవానీ మాతకు అభిషేకాలను నిర్వహించారు. దుగ్గాయపల్లె, వెంకటాపురం వీవర్స్ కాలనీల్లోని ఆలయాల్లో ప్రత్యేక పూజలను నిర్వహించారు.

కమలాపురంలో..

కమలాపురం : పట్టణంలోని అమ్మవారిశాలలో శ్రీ మత్కన్యకాపరమేశ్వరీ దేవీ శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా ఏడవ రోజు శనివారం శ్రీ ధనలక్ష్మీదేవి అలంకారంలో దర్శనమిచ్చి భక్తులను కనువిందు చేశారు. పట్టణానికి చెందిన ఆర్యవైశ్యులు, మహిళలు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



చెన్నూరు : మహాలక్ష్మిదేవి అలంకరణలో అమ్మవారు



ఎర్రగుంట్ల : రాజరాజేశ్వరిదేవి అలంకరణలో అమ్మవారు

చెన్నూరులో..

చెన్నూరు : స్థానిక రామలింగ చౌడేశ్వరి ఆలయంలో అమ్మవారిని మహాలక్ష్మిదేవి అలంకారంలో, శ్రీ వాసవికన్యకాపరమేశ్వరి ఆలయంలో గాయత్రీదేవి అలంకారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. రామాలయం వీధిలో వీరలక్ష్మిగారి బృందం కూచిపూడి నాట్యం. జబర్దస్త్ కళాకారులచే అలాగే శ్రీదేవి డ్రామా కంపెనీ నెల్లూరు కవిత టీములచే ఇండియన్ ఐడియల్ సింగర్స్ వారిచే ఈవెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

చింతకొమ్మదిన్నెలో..

చింతకొమ్మదిన్నె : మండలంలోని కొత్తపేట–బుగ్గలేటిపల్లి సమీపంలో వెలసిన గంగమ్మతల్లి ఆలయంలో గంగాభవాణి అలంకారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. ఉదయాన్నే భక్తులు అమ్మవారికి అభిషేకాలు నిర్వహించి, పట్టు వస్త్రాలు సమర్పించి పూజలు నిర్వహించారు.

ఎర్రగుంట్లలో..

ఎర్రగుంట్ల : పట్టణంలోని కన్యకాపరమేశ్వరీదేవి, శ్రీ ఏరువాక గంగమ్మతల్లి, చౌడేశ్వరీదేవి ఆలయం, ఉమమహేశ్వరస్వామి, చిలంకూరులోని వేంకటేశ్వరస్వా ఆలయాల్లో శనివారం అమ్మవారు భక్తులకు వివిధ రూపాలలో దర్శనమిచ్చారు. కన్యకాపరమేశ్వరీదేవి ఆలయంలో గాయత్రిదేవి, శ్రీ ఏరువాక గంగమ్మతల్లి ఆలయంలో రాజరాజేశ్వరిదేవి అలంకరణలో అమ్మవారు దర్శనమించారు.

జమ్మలమడుగులో..

జమ్మలమడుగు : స్థానిక ఆలయంలో కన్యకాపరమేశ్వరిదేవి భవానిదేవిగా, నాగులకట్టలోని చౌడేశ్వరిదేవి పార్వతీదేవి అలకారంలో, సాయిబాబా ఆలయంలో ఉన్న రాజరాజేశ్వరిదేవి జై సంతోషి మాతగా, కన్యతీర్థంలో వెలసిన బాలత్రిపుర సుందరిదేవి వైష్ణవిదేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు.



ముద్దనూరులో శ్రీరాజరాజేశ్వరిదేవి అలంకరణలో అమ్మవారు

ముద్దనూరులో..

ముద్దనూరు : దసర ఉత్సవాల సందర్భంగా శనివారం రాత్రి అమ్మవారు రాజరాజేశ్వరిదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. స్థానిక శ్రీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఉదయం పార్థివ లింగ పూజ నిర్వహించారు.